

వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మనుబోలు మండలం, వీరంపల్లి గ్రామంలో వర్ష ప్రభావిత ప్రాంతాలను అధికారులతో కలిసి మంత్రి కాకాణి బుధవారం పరిశీలించారు. మాండూస్ తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఉదారంగా ఆదుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి, ఏ ఒక్క రైతు నష్టపోకుండా 80శాతం సబ్సిడీతో విత్తనాలు, దెబ్బతిన్న పంటలకు ఇన్ పుట్ సబ్సిడీ ఉదారంగా అందించాలని ఇప్పటికే సిఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. జిల్లాలో ముందస్తుగా చేపట్టిన చర్యలతో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని, కొంతమేర మాత్రమే నష్టం వాటిల్లిందని, రైతులకు అన్ని విధాల అండగా నిలిచే గొప్ప మనసున్న సిఎం మన రాష్ట్రానికి ఉండడం మన అదృష్టంగా పేర్కొన్నారు. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామన్నారు. రూ.716 కోట్ల పంట నష్ట పరిహార బకాయిలు ఎగ్గొట్టిన టిడిపి నేతలు నేడు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులను టీడీపీ అడుగడుగున దగా చేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని ఈ సీజన్ లోనే అందించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తున్న మంత్రి కాకాణి

నేటి నుంచి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర 12వ మహాసభలు

- ◆ఆర్‌టిసి కార్మికుల సమస్యలపై చర్చ
- ◆300మంది ప్రతినిధులు హాజరు
- ◆ ఆర్.లక్ష్మయ్య రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నేడు, రేపు నెల్లూరు నగరం లో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర 12వ మహాసభలు జరగను న్నాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలకు రాష్ట్ర నలు మూలల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సభలు నిర్వహించనున్నారు. ప్రతి మూడేళ్లకోసారి జరిగే రాష్ట్ర మహాసభలో ఆర్‌టిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయి. వీటిపై మహా సభలో చర్చించనున్నారు. భవిష్యత్తు కార్యచరణ ప్రకటించనున్నారు.

రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికులకు మేలు చేయకపోగా కీడు తలపెడుతుందని కార్మిక నేతలంటున్నారు. . ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వంలోకి విలీనం చేసుకున్నప్పటికీ వారికి రావాల్సిన ఆర్థిక పరమైన బకాయిలు ఇప్పటి వ ం క ు చెల్లించి లేదు. ఏడేళ్ల నుంచి లీవ్ ఎన్‌క్యాష్ మెంట్‌ను ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సి ఉంది. అంతే కాకుండా 2020-21 రెండు సంవత్సరాలకు సంబంధించి 35 సెలవులపై ప్రభుత్వం కోత విధించింది. దీనికి సంబంధించిన రూ.196 కోట్లు గ్రీన్ ఛానల్‌లో ఉంది.2022కు సంబంధించి 15రోజులకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఇవ్వాలి.దానికోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆర్‌టిసి ఉద్యోగుల వేతనాలు పెంచకపోగా అనేక రకలా బీమా పేరుతో వేతనంలో కటింగ్‌లు అధికమయ్యాయి. 2017 పేస్కేల్ అరియర్స్ రూ.1400 కోట్లమేరకు ప్రభుత్వం బకాయిలున్నాయి. ఈ బకాయిని ప్రభుత్వం చెల్లించిన తరువాతే ఆర్‌టిసికి వచ్చిన ఆదాయం తీసుకుంటామని నమ్మబలికి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని ఆర్‌టిసి కార్మికులు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఆర్‌టిసికి వచ్చిన ఆదాయంలో 25 శాతం ప్రభుత్వం తీసుకుంటుంది. జనవరి నుంచి నూరుశాతం ఆదాయం తీసుకోడానికి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతోంది. పెన్షన్ పథకానికి గండికొడుతోంది. రూ.400 కోట్ల ఆర్‌టిసి కార్మికులకు ప్రభుత్వం బకాయి చెల్లించాల్సి ఉంది. రాష్ట్రంలో . ఆర్‌టిసిలో 8200 బస్సులు ఉన్నాయి. అందులో 3వేల బస్సులు పాడైపోయాయి. వీటిని మరమ్మతులు చేయడం లేదు. రోడ్లు దెబ్బతినడంతో ఆర్‌టిసి బస్సులు మరింత పాడైపోతున్నాయి. కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. అద్దె బస్సులు 2700 ఉండగా, . ప్రభుత్వం కొత్త బస్సులను కొనుగోలు చేయకుండా, కొత్త సిబ్బందిని రిక్రూట్‌మెంట్ చేసుకోకుండా సంస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది. ప్రతినెలా 200 అద్దె బస్సులను సంస్థలోకి వస్తున్నాయి. ప్రస్తుతం జరిగే మహాసభలో అన్ని విషయాలపై చర్చించనున్నారు. 20 తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు.

ఆర్.లక్ష్మయ్య రాక..!

నేడు, రేపు జరిగే రాష్ట్ర ఎస్‌డబ్ల్యుఎఫ్ మహాసభలో పాల్గొనేందుకు ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య బుధవారం నగరానికి చేరుకున్నారు. నేటి ఉదయం 9 గంటలకు స్థానిక జెట్టి . శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగే ప్రతినిధుల మహాసభలను ఆయన ప్రారంభిస్తారు. గురువారం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ గఫూర్ హాజరుకానున్నారు. మూడేళ్ల ఉద్యమాన్ని సమీక్షించి, రానున్న మూడేళ్లల్లో భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నారు. అనంతరం రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక జరగనుంది. రెండు రోజులు జరిగే రాష్ట్ర మహాసభలకు మహాసభల ప్రాంగణం ముస్తాబైంది.

మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ పోస్టర్

జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

శ్రీ.వివిఎస్.ఎస్.సి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం బుధవారం భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ మధుబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన సామర్థ్యం, దాని పరిరక్షణపై అవగాహన నేటి తరం కల్గి ఉంటేనే అది భావితరాలకు తెలుస్తుందని పేర్కొన్నారు. సీనియర్ అధ్యాపకులు ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంధన వథా- జాతికి వథా - మనం శ్రమించాలంటే శక్తి అవసరం. ఏ వస్తువు పనిచేయాలన్న దానికి తగిన ఇంధనం కావాలన్నారు. అందుకే ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతను అందరిపై ఉందన్నారు. ఫిజిక్స్ విభాగ అధిపతి రాజ మాట్లాడుతూ ఇంధనాలు వథా చేస్తే అవి రాబోయే తరాలకు దొరకకుండా పోయే అవకాశం ఉందన్నారు. అందుకే ఇంధనాన్ని పొదుపు చేయమని చెప్పడానికి జాతీయ ఇంధన పొదుపు దినత్సవంగా గుర్తించి, ఇంధన పొదపు ఆవశ్యకతను తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ సంద్భంలో పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. డిగ్రీ తతీయ సంవత్సర విద్యార్థులు హర్షవర్ధన్, మధన్ తయారు చేసిన సోలార్ సైకిల్ చూపులను ఆకట్టుకుంది. ఈ సందర్భంలో వాళ్ళ ఇద్దరని అధ్యాపకులు అభినందించారు. జె.సుబ్రమణ్యం వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో వరప్రసాద్, ఇతర అధ్యాపకులు, అధపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

760 వన్ స్టాప్ సెంటర్లపై విపిఆర్ ప్రశ్న?

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

760 వన్ స్టాప్ సెంటర్లను ఆమోదించిందా.. అనేదానిపై బుధవారం పార్లమెంట్‌లో రాజ్య సభ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్న వేశారు. ఈ వన్ స్టాప్ సెంటర్లు విజయ వంతంగా నిర్వహించబ డుతున్న సందర్భంలో మహిళలకు సమీకతి మద్దతు, సహకారం అందించటకు 300 వన్‌స్టాప్ సెంటర్లను ప్రారంబించుటకు మంత్రిత్వ శాఖ ప్రణాళిక చేసిందా అని అన్నారు. ఎపిలో కేవలం 14 వన్ స్టాప్ సెంటర్లు ఉన్నాయా, పరిపాలనా సౌలభ్యం, మెరుగైన పాలన కోసం జిల్లాల సంఖ్య 13 నుంచి 26కు పెంచిన విషయం మంత్రిత్వ శాఖ దష్టిలో ఉన్నదా అని ప్రశ్నించారు. ఎపిలో మహిళల కోసం మరో 12 వన్ స్టాప్ సెంటర్లను మంజూరు చేయు విషయం మంత్రిత్వ శాఖ పరి గణనలో ఉన్నదా , అలా మంజూరు చేస్తునట్లు వాటి వివరాలు లేనిచో అందుకు గల కారణాలు తెలపగలరని కేంద్ర మహిళా, శిశు అభివద్ధి శాఖ మంత్రిని ప్రశ్నించారు.అందుకుగాను స్పందించిన మంత్రి స్మతి జుబిన్ ఇరానీ జవాబు ఇస్తూ వన్ స్టాప్ సెంటర్లు స్థాపన వల్ల మంచి ఫలితాలు వచ్చినందున ఏ జిల్లాలో అయితే మహిళలకు వ్యతిరేకంగా చేస్తున్న నేరాల రేటు ఎక్కువగా ఉందో, భౌగోళికంగా పెద్దవైన జిల్లాలో మిషన్ శక్తి పథకం కింద మహిళల సంక్షేమం కోసం దశల వారిగా 300 వన్ స్టాప్ సెంటర్లును ప్రారంభించేందుకు నిర్ణయించిందన్నారు. ఎపిలో పూర్వపు 13 జిల్లాలో 14 వన్ స్టాప్ సెంటర్లు మంజూరు చేశారని తెలుపుతూ స్కీమ్ గైడ్ లైన్స్ ప్రకారం ప్రోగ్రామ్ అప్రూవల్ బోర్డు వారు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల (ఆంధ్రప్రదేశ్ తో సహ) నుండి కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలలో వన్ స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి పంపిన ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకొని ఆమోదించబడినవి అని తెలిపారు.

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి, రాజ్యసభ

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి -పొదలకూరు : ఆ చిట్టి బుర్రల్లో వినూత్న ఆలోచనలు మొగ్గతొడిగాయి. శాస్త్రీయ దక్పథానికి సజనాత్మకత జోడిస్తూ సమాజానికి ఉపయోగపడే నవీన ఆవిష్కరణలు అందించారు. పొదలకూరు పట్టణంలోని డిఎన్ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది. మండలంలోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు 75 రకాల నమూనాలను ప్రదర్శించారు. జిల్లా సైన్స్ అధికారి జి శ్రీనివాసులు,స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారి, మండల విద్యాశాఖ అధికారి సుధీర్ బాబు ఈ ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. హెడ్మాస్టర్ సనత్ కుమార్ , పొదలకూరు సైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ ఏవి సుధాకర్ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణానికి చెందిన విఒ సెల్ ఫోన్ల షోరూం వారు 50 మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు 250 నోటు పుస్తకాలను బుధవారం అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు నోట్ బుక్స్ అందుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీరు ప్రతేడాది కళాశాలకు విచ్చేసి పేద విద్యార్థులకు నోటు పుస్త కాలను ఇస్తూ ఉన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను విస్తతంగా జరుపు తామ న్నారు. విఒ షోరూం అధినేత షేక్ మహబూబ్ బాషాని కళాశాల ప్రిన్సిపల్ ఎం.రవి కుమార్, ఇతర అధ్యాపకులు శాలువాతో సన్మానించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -పొదలకూరు : ప్రజలకు సంక్షేమ పథకాలను సక్రమంగా అందజేయడం తో పాటు పేదలు కోరుకున్న అభివద్ధి కార్యక్రమాలను చేపట్టినప్పుడే నిజమైన అభివద్ధి సాధ్యమవుతుందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని విరువూరు, వరదాపురం గ్రామాల్లో బుధవారం ఆయన వివిధ అభివద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపారు. బోగోలు ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పిటి జగన్నాథం, నెల్లూరు ఆర్డీవో మలోల, ఇరిగేషన్ ఎస్ ఇ కష్ణ మోహన్, మండలం లోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు బ్రహ్మయ్య, బచ్చల సురేష్ కుమార్ రెడ్డి, గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, మద్దిరెడ్డి రమ ణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మొలబంటి శేఖర్, నారాయణరెడ్డి, అచ్చారెడ్డి ,పోల్ రెడ్డి పాల్గొన్నారు.

'రాళ్లపాడు' సందర్శన

ప్రజాశక్తి-లింగసముద్రం : రాళ్లపాడు ప్రాజెక్టును మాజీ ఎంఎల్ఎ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సందరిశంచారు. మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాల్‌రావుతో కలిసి ప్రాజెక్టును ఆయన బుధవారం సందర్శించారు. ప్రాజెక్టులోని నీటి నిల్వలను పరిశీలించారు. ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి నీటి విడుదల గురించి తెలుసుకున్నారు. ప్రాజెక్టు డిఇ లక్ష్మినారాయణ, ఎఇలు చద్రమౌళి, సింధూజ ప్రాజెక్టు పూర్తి వివరాలను వెల్లడించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడి తుపాన్ ప్రభావం వల్ల దెబ్బతిన్న పంటల వివరాలు తెలుసుకున్నారు. టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాల్‌రావు, తెలుగు రైతు అధ్యక్షులు నాదెండ్ల వెంకట సుబ్బారావు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, మండల తెలుగు రైతు అధ్యక్షులు మద్దెల రామారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, టిడిపి నాయకులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, ముసలయ్య, మాలకొండయ్య పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : తుపాన్ కారణంగా నిర్వాసితులైన ప్రకాశం, నెల్లూరు జిల్లాల నిరుపేద గిరిజనులకు కోరీడ్ సమస్థ ఆధ్వర్యంలో బుధవారం నిత్యవసరాలు పంపిణీ చేశారు. బియ్యంతో పాటు కూరగాయలు, నిత్యవసరుకులను సమస్థ డైరెక్టర్ రావేల జైయపాల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సమస్థ డైరెక్టర్ జైయపాల్ మాట్లాడారు. కోరీడ్ సమస్థ సూపర్వైజర్ దంతం సునీల్ రాజు, సమస్థ కోఆర్డినేటర్స్ పి వెంకటేశ్వర్లు, బి తిరుమలరావు, ఎస్కే. కాలేషా, పి సంజయ్ కుమారులు, ఏరియా కోఆర్డినేటర్స్ ఆశీర్వాదం, సురేష్, ఆర్ రవీంద్ర, బ్రహ్మయ్య ,సూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పార్కు సందర్శన

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని స్థానిక చిల్డ్రన్స్ పార్క్ లో పచ్చదనాన్ని పెంచి, ఉత్సహాన్ని అందించే ఆట వస్తువులతో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. అధికారులతో కలిసి చిల్డ్రన్స్ పార్కును కమిషనర్ బుధవారం పరిశీలించారు. 17వ డివిజన్ కార్పొరేటర్ పి.సుధాకర్, నగర పాలక సంస్థఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ సంజయ్, డి.ఈ సురేష్ పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్థి, కుళాయి, డ్రైను తదితర రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయాలని సచివాలయ కార్యదర్శులను కమిషనర్ హరిత ఆదేశించారు. స్థానిక 24/1 కనుపర్తిపాడు సచివాలయాన్ని కమిషనర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో రికార్డులను పరిశీలించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 32వ డివిజన్లో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ రూరల్ సిపిఎం నాయకులు శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బుధవారం ఈ ప్రాంతంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం అన్న కార్యక్రమంలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. రూరల్ సిపిఎం నాయకులు స్థానిక సమస్యలను వివరించారు. 32 వ డివిజన్ లోని ఎన్‌సిసి కాలనీ తొమ్మిదవ రోడ్లో బ్రిడ్జి కట్టినకారణంగా మరో వైపు డౌన్ అయ్యి పెద్ద కాలువలో మురికి నీరంతా కూడా రోడ్డు మీదే నిలబడి మనసులు, వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. స్థానిక వెంకయ్య స్వామి గుడి వెనుక ఉన్న 50 అంకణాల ప్రభుత్వ స్థలంలో గత ప్రభుత్వం పార్కు ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించిందన్నారు. ఈ క్రమంలో పిల్లర్లు నిర్మించగా వాటిని కనిపించకుండా చేసి ఈ స్థలమును కొంతమంది వ్యక్తులు ప్లాట్లుగా చేసి అమ్ముకునే దానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంఎల్ఎ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య, రూరల్ కమిటీ సభ్యులు ఎస్‌కె. ఖలీల్, ఎస్‌కె షంషాద్, శాఖ కార్యదర్శి పి .ప్రసాద్, ఏ. రాజేశ్వరమ్మ,శాఖ సభ్యులు ఎస్ కే. రియాజ్, ఎండి. అన్వర్, ఎస్ కే. బషీర, తదితర నాయకులు పాల్గొన్నారు.



రైతులకు పరిహారం చెల్లించండి

ప్రజాశక్తి -పొదలకూరు : 'మాండూస్' తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కమిటీ సభ్యులు ఒడూరు వెంకట కష్ణయ్య మాట్లాడుతూ మాండాస్ తుపాన్ కారణంగా నష్ట పోయిన రైతులకు పరిహారం అందించాలని స్థానిక తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు తుమ్మతాటి వెంకయ్య, పొట్టేపాలెం సుధాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ మాఫియాను అరికట్టాలి : సిపిఐ

ప్రజాశక్తి-నెల్లూరు : ఆంధ్ర రాష్ట్రంలోని మాదకద్రవ్యాల విక్ర యాలు యతేచ్ఛగా సాగుతున్నాయని, ప్రభుత్వం ఈ డ్రగ్ మాఫియాను అరికట్టడంలో విఫలమైపో యిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సంతపేట ప్రాంతంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో కల్లా మన రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ మాఫియా చెలరేగుతుందన్నారు. కోస్టల్ కారిడార్ ఏరియా అదేవిధంగా పోర్టులు కేంద్ర ప్రభుత్వం ఆదానికి అంకితం చేసిన తర్వాత మాదకద్రవ్యాల మాఫియా చెలరేగిపోతుం దన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయన్నారు. రైతు సంఘం జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడారు.సిపిఐ జిల్లా కార్యదర్శి దామాంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

పేకాటరాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి-లింగసముద్రం : మండలంలోని పెదపవనిలో పేకాట శిబిరంపై లింగసముద్రం ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు.బుధవారం పోలీస్‌లకు వచ్చిన సమాచారం మేరకు దాడులు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.ముగ్గురును అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.78,600 నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

15 క్యూసెక్కుల నీరు విడుదల

ప్రజాశకి-లింగసముద్రం: రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువకు అధికారులు 15 క్యూసెక్కుల నీటిని బుధవారం విడుదల చేశారు.చీమలపెంట, వాకమళ్లవారిపాలెం, గంగపాలెం రైతుల కు ఆరుతడి పంటలకు నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఎఇలు చద్రమౌళి, సింధూజ తెలిపారు.రాళ్లపాడు ప్రాజెక్టులో ప్రస్తుతం 20 అడుగులు నీటిమట్టం ఉంది.

పారిశుధ్య కార్యక్రమాలు

ప్రజాశక్తి -కందుకూరు

మండలం కోవూరులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు కోవూరు గ్రామ సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సూచనల మేరకు పారిశు ద్ధ్య కార్యక్ర మాలు చేపట్టినట్లు చెప్పారు. వర్షాలకు గ్రామంలో వీధి దీపాలు మరమ్మతులు గుర్తైనట్లు గుర్తించా మన్నారు. రోడ్లు వెంబడి పిచ్చి మొక్కలను తొలగిం చామన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్ ను క్లోరినేషన్ చేయించినట్లు వివరించారు.

వైసిపి పాలనలో బతుకు భారం : టిడిపి

ప్రజాశక్తి -కందుకూరు

పట్టణంలోని 1వ వార్డు జనార్ధన కాలనీ, ఎస్టీ కాలనీ ప్రాంతాల్లో బుధవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం చేపట్టారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచనల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం తోపాటు నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రచారం నిర్వహించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను పార్టీ నేతలు తెలుసుకుంటూ వివరాలు నోట్ చేసుకున్నారు. ఎస్టీ కాలనీవాసులు తమ సమస్యలను నేతల ముందు ఏకరువు పెట్టారు. వర్షాలు కురిసినప్పుడల్లా కాలనీ లోకి వరద నీరు చేరుతోందని, నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షాలకు కూడా తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని వారు తెలిపారు. అనంతరం శివరాం మాట్లాడుతూ జగన్ రెడ్డి సీఎం అయ్యాక సామాన్యులు బతికే పరిస్థితి లేదన్నారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు తుమాటి ప్రసాదు, వార్డు నాయకులు దనేకుల ప్రసాద్, పందిళ్ళ శ్రీను, పందిళ్ళ సురేష్, మానికల శ్రీను, ఏలూరి సంజీవయ్య, పొట్లూరి నాగేంద్రబాబు, మమూషా, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి పాల్గొన్నారు.

మంత్రి 'కాకాణి'కి ఘనస్వాగతం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఘన స్వాగతం లభించింది. మండలంలోని వరిగొండ పంచాయతీ రావూరువారి కండ్రిగ గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. వైసిపి నాయకులు గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జ్వాలాముఖి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్పర్సన్ కోసూరు రవీంద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మంత్రి గోవర్ధన్ రెడికి అపూర్వ స్వాగతం లభించింది. మంత్రి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేపడు తున్న "గడప గడపకు ప్రభుత్వం" కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తోం దన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా అభినందిస్తు న్నారన్నారు. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విజయ డైరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, జెడ్పిటీసి శేషమ్మ, తలమంచి సురేంద్ర బాబు, మాజీ జెడ్పిటీసి చిరంజీవి గౌడ్, వైసీపీ నాయ కులు, కార్యక ర్తలు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు. మంత్రి రాక సందర్భంగా వైసీపీ నాయ ఒకులు విష్ణు మోహన్ ఏర్పాటు చేసిన 50 అడుగుల భారీ కటౌట్ అందరినీ ఆకట్టుకొంది.



ఆకట్టుకున్న మంత్రి కాకాణి భారీ కటౌట్

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు రోజుల నుంచి కురుస్తోన్న వర్షాల కారణంగా పేదవారి కోసం కందుకూరు ఊరిబయట నిస్సహా యలులైన వద్ధులను, వికలాంగులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు బుధవారం అందించారు. ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు. చేయి,చేయి కలుపుదాం. పేదవారిని ఆదుకుందామనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హఫీజ్, ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు.

'విఎస్‌యు' ఫలితాల్లో తప్పిదం జరగలేదు..

రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి -వెంకటాచలం : విఎస్‌యు పరీక్ష ఫలితాల్లో ఎటువంటి తప్పిదం జరగలేదని రిజిస్ట్రార్ ఆచార్య పి రామచంద్రా రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఇక్కడ మాట్లాడారు. గత రెండు రోజుల నుంచి వివిధ మాధ్యమాలలో విఎస్‌యు ఫలితాల పై వస్తున్న కథనాలను తీవ్రంగా ఖండి స్తున్నట్లు ఆయన తెలిపారు. 800 మార్కులకు గాను 5,360 మార్కులు వచ్చినట్లు అనేక కథనాలు వస్తున్నాయని, అవి ప్రైవేటు వెబ్‌సైట్ నుంచి విడుదలైనవన్నారు. వాస్తవ ఫలితాలు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ నుంచి వెలువడుతాయని తెలిపారు. విద్యార్థులందురు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లోని ఫలితాలనే ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు.

నేడు 'ఇదేమి ఖర్మ మన రాష్టానికి'..

ప్రజాశక్తి-లింగముద్రం నేడు మండలంలోని యర్రారెడ్డిపాలెం గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తామని టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాల్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కందుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నిబద్ధత కలిగిన వ్యక్తి బోస్

ప్రజాశక్తి-కందుకూరు : ఎన్నో పోరాటాల ఫలితంగానే జీవిత బీమా సంస్థ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ఐసిఇయు కందుకూరు బ్రాంచి కార్యదర్శి మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఎఐఐఇఎ వ్యవస్థా పకులైన చంద్రశేఖర్ బోస్ 101వ జన్మదినం సందర్భంగా కార్యాల యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ యూనియన్ స్థాపించిన నాటి నుంచి బోస్ నిబద్ధత కలిగి ఉద్యమించారన్నారు. దేశంలోనే ఎల్ఐసి ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ప్రజల ఆదరణ పొందినట్లు వివరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. మిఠాయిలు పంచిపెట్టారు.ఐసిఇయు అధ్యక్షులు బి సాయినాథ్‌సింగ్, రామారావు, పద్మనాభరావు, రమణ, సుకుమార్, వీరనారాయణ, పి శ్రీనివాసరావు ఏజెంట్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

గోడౌన్‌లు మంజూరు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రైతుల పండించిన పంటలను నిల్వ చేసుకోవడానికి గోడౌన్‌లు మంజూరయ్యాయని ఎఎంసి సెక్రటరీ శ్రీనివాసులు చెప్పారు. ధరల స్థిరీకరణపై బుధవారం రైతులతో ఎఎంసి కార్యాల యం వద్ద సమావేశం జరిగింది. శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేవరకు వారు పండించిన పంటలను నిల్వ ఉంచుకునేందుకు వీలుగా గోదాములు నిర్మించడానికి ప్రతిపాదనలు పంపగా మంజూరయ్యాయని తెలిపారు. వీటిని ఆర్‌బికెలకు అనుసంధానం చేసి రైతుకు ఆదాయం వచ్చేటప్పుడు తాను పండించిన పంటను అమ్ముకునే విధంగా నిల్వ ఉంచుకోవడానికి గోదాములు ఉపయోగ పడతాయని చెప్పారు. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ ఇప్పటికే ఆర్‌బికెలలో ఉన్న సిబ్బందికి నష్టపోయిన మిర్చి వివరాలు సేకరించమని ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.



ఎఎంసి సెక్రటరీ శ్రీనివాసులు

ధనుంజయరెడ్డి నియామకంపై హర్షం

ప్రజాశక్తి-సీతారామపురం : ఉదయగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకుడిగా కొడవలూరు ధనుంజయరెడ్డిని పార్టీ అధిష్ఠానం నియమించడం శుభ పరిణామమని మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, రాష్ట్ర బిసి (భట్రాజు) కార్పొరేషన్ డైరెక్టర్, సీతారామపురం బిట్-1 ఎంపిటిసి పి.సి. అల్లూరురాజు పేర్కొన్నారు. బుధవారం సీతారామపురంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలోనీ వైసిపిలో ఉన్న అసంతృప్తులను బుజ్జగిస్తూ పార్టీ కేడర్ అందరిని కలుపుకొని వైసిపి బలోపేతానికి ధనుంజయరెడ్డి రచించిన ప్రణాళికను తామంతా స్వాగతిస్తున్నామన్నారు. త్వరలోనే ఆయన పర్యటన నియోజకవర్గంలో ఉంటుందని అందరి అభిప్రాయాలను సేకరించి, వారి నుండి సూచనలు సలహాలు తీసుకొని అసంతృప్తులను అందరిని ఏకతాటిపై తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నేలటూరి అబ్రహం, దేవిశెట్టిపల్లి మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్, నాయకులు కొండారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సుమధుర్ రెడ్డి, రేనాటి లక్ష్మయ్య, మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-మర్రిపాడు : జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దుత్తలూరు సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండలస్థాయి క్విజ్‌పోటీలు నిర్వహించామని ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి తెలిపారు. 12 పాఠశాలలకు గానూ ఆరు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో ఇద్దరిని విజేతగా ఎంపిక చేశారు. దుత్తలూరు సీడ్స్ క్యాంపస్‌లో 30వ తేదీన జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్విజ్ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక పేట ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. మండలంలో 5 ఉన్నత పాఠశాలలకు చెందిన 8,9,10 తరగతుల విద్యార్థులకు సీడ్స్ ఇన్ ఫ్యాక్ట్ ఎన్‌జిఒ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ పోటీలను చేపట్టారు. త్వరలో జిల్లా లెవెల్ కాంపిటీషన్ దుత్తలూరు సీడ్ ఆఫీస్‌లో జరుగునున్నట్లు నిర్వాహకులు అనిల్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెంచయ్య, తదితరులున్నారు.

ఎంఎల్‌ఎ మేకపాటికి ఘనస్వాగతం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలోని టి చెరువుపల్లి ఎర్రమరెడ్డిపల్లి గ్రామాలలో ఎంఎల్‌ఎ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికుంటపాడు మండలం తనకు ఎప్పటికీ ప్రత్యేకమైందని వరుకుంటపాడు ప్రజలను తానెప్పటికీ మర్చిపోనని వారికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ముందుంటానని తెలియజేశారు. చెరువుపల్లిలోని సచివాలయాన్ని ఎంఎల్‌ఎ సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు కొన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి వెంటనే సమస్యలు పరిష్కరించారు. మన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాలు దేశంలో మరెక్కడ ఎవరు కూడా చేయట్లేదని ప్రతి పథకం ప్రజల వద్దకు నేరుగా వెళ్లే విధంగా కార్యాచరణ చేసిన ఘనత సిఎంకే దక్కుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మరొకసారి ఘనమైన విజయంతో తనను గెలిపించి వైఎస్ జగన్ సిఎం చేసుకునే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమానికి వరికుంటపాడు మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్‌పేటలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ కార్యాలయంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం 9 మంది పాస్టర్స్‌కి దుస్తులు, రూ.12వేల చొప్పున, కుటుంబ అవసరాల నిమిత్తం ఆర్థికసాయం చేశారు. రాబోతున్న క్రిస్మస్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని పాస్టర్స్‌కి ఆర్థికంగా అవసరమవుతున్నందున ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ట్రెజరర్ పి.సుధీర్‌బాబు తెలియజేశారు. ఎడ్నమ్మ మనవళ్లు మనవరాలు సౌజన్యంతో ఈ సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలియజేశారు. దుస్తులను, ఆర్థికసాయాన్ని పి.సుధీర్ బాబు, పి.ఎడ్వర్డ్ పంపిణీ చేశారు.

సచివాలయాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రంలోని సచివాలయాలను బుధవారం తహశీల్దార్ చెంచయ్య ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఈకెవైసి తప్పక చేయించుకోవాలని తెలియజేశారు. అల్లూరు మండలం ఈకెవైసిలో పూర్తిగా వెనకబడిందని విచారణ వ్యక్తం చేశారు. అల్లూరు-2 పరిధిలోనే 22 పెండింగ్ ఉన్నాయని వెంటనే విఆర్‌ఒ లాగిన్‌కి పంపాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందజేశారు.

శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో 'ఎస్‌ఎల్‌ఎటి' (సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్) కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభిస్తున్నట్లు ఎంఇఒ నజీర్‌బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం 9 రోజులు జరుగుతాయన్నారు. ఈ శిక్షణ 12వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అబ్జర్వర్ అఖిల్ ఎస్‌సిఇఆర్‌టి నుండి వచ్చి పర్యవేక్షించారు. కార్యక్రమానికి కోర్సు డైరెక్టరుగా ఆత్మకూరు ఎంఇఒ నజీర్ బాషా, బుచ్చిరెడ్డిపాలెం మండలం పెనుబల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నం మాస్టర్ ట్రైనర్‌గా నిర్వహిస్తున్నారని తెలిపారు.

వికెపాడులో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని [illegible] పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి ఎంపిడిఒ విజయభాస్కర్, ఎంఇఒ షేక్ షాఫుద్దీన్ పాల్గొని మాట్లాడారు. మండలంలోని 8 జెడ్‌పి పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యంతో తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎంఇఒ షాఫుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ద్వారా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ప్రతిభావంతులుగా మారవచ్చన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని మైపాడు గ్రామంలో వెలసియున్న శ్రీ అన్నపూర్ణా దేవి సమేత ప్రసన్న విశ్వేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అభయాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆలయ చైర్మన్ కసుపూరు సురేంద్ర ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక వైసిపి యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ కుమార్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహ దాతలు దొడ్డ శ్రీనివాసులు రెడ్డి పుష్పలత దంపతులను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంపూర్ణం వెంకయ్య, మాజీ ఎంపిటిసి శ్రీహరికోట ప్రసాద్, నర్సాపురం సర్పంచ్ తాత సురేంద్ర, ఆలయ ధర్మకర్త శ్రీనివాసరావు, భక్తులు పాల్గొని స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ వీక్షించారు.

సమస్యల పరిష్కారానికి 'గడప గడపకు'

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఎంపిడిఒ శ్రీనివాసులు తెలియజేశారు. బుధవారం మండలంలోని వాసిలి గ్రామంలో అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, విద్యుత్ ఎఇ వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు బొడ్డు గిరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-వింజమూరు : మండలంలోని గుండె మడగల గ్రామంలో ఆదివారం [illegible]

రూ.50 వేల ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి : ఆర్థిక ఇబ్బందులతో [illegible] షేక్ అబ్దుల్ కరీమ్ కుటుంబానికి బిఎంఆర్ ఫౌండేషన్ వారు బుధవారం రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. [illegible]

ఎస్‌డబ్ల్యుఎఫ్ 12వ రాష్ట్ర మహాసభలు

- హాజరు కానున్న 300 మంది ప్రతినిధులు
- వేదిక కానున్న జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలో గురువారం నుంచి రెండ్రోజులపాటు ఎపిఎస్ ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర 12వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ జిలానీ బాషా, సిహెచ్ సుందరయ్య పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలోని ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎపిఎస్‌ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర 12వ మహాసభలు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభల్లో అనేక విషయాలు చర్చకు వస్తాయన్నారు. రాష్ట్రంలో అధికారంలోని ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికులకు మేలు చేయకపోగా కీడు తలపెడుతుందన్నారు. ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వంలోకి విలీనం చేసుకున్నప్పటికీ వారికి రావాల్సిన ఆర్థికపరమైన బకాయిలు ఇప్పటి వరకు చెల్లించిన దాఖలాలు లేవన్నారు. 7 సంవత్సరాల నుంచి లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌ను ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందన్నారు. అంతే కాకుండా 2020-21 రెండు సంవత్సరాలకు సంబంధించి 35 సెలవులపై ప్రభుత్వం కోత విధించిందని తెలిపారు. దీనికి సంబంధించిన రూ.196 కోట్లు గ్రీన్ ఛానల్‌లో ఉందన్నారు. 2022కు సంబంధించి 15రోజులకు లీవ్ ఎన్‌క్యాష్ మెంట్ ఇస్తామని, దానికోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆర్‌టిసి ఉద్యోగుల వేతనాలు పెంచకపోగా అనేక రకలా బీమా పేరుతో వేతనంలో కటింగ్‌లు అధికమైపోయాయని తెలిపారు. అందువల్ల ఆర్‌టిసి కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. 2017 పేస్కేల్ అరియర్స్ రూ.1400 కోట్ల మేరకు ప్రభుత్వం బకాయి ఉందన్నారు. ఈ బకాయిలను ప్రభుత్వం చెల్లించిన తరువాతే ఆర్‌టిసికి వచ్చిన ఆదాయం తీసుకుంటామని నమ్మబలికి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తు నేడు ఆర్‌టిసికి వచ్చిన ఆదాయంలో 25 శాతం తీసుకుంటుందన్నారు. జనవరి నుంచి నూరుశాతం ఆదాయం తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించడం దారుణమన్నారు. ప్రభుత్వం చేసిన చట్టాన్ని తానే ఉల్లంఘించడం అన్యాయమన్నారు. పలు పెన్షన్ పథకాలను ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. దీనికి సంబంధించి రూ.400 కోట్ల మేరకు ఆర్‌టిసి కార్మికులకు ప్రభుత్వం బకాయి ఉందన్నారు. ఆర్‌టిసిలో 8200 బస్సులు ఉన్నాయని, వీటిలో 3000 బస్సులు స్క్రాబ్‌వి ఉన్నాయన్నారు. ఈ బస్సులు ఎక్కడబడితే అక్కడ నిలిచిపోతాయని, వీటిని మెయిన్‌టైన్ చేయడం చాలా కష్టంతో కూడిన పని అని తెలిపారు. దానికి తగట్టు ప్రస్తుతం రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, అందువల్ల ఆర్‌టిసి బస్సులకు సంబంధించి స్టీరింగ్‌లు ఊడిపోవడం, అనేక స్పేర్‌పార్టులు ఊడిపోయి బస్సులన్నీ ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటుందన్నారు. హైయర్ బస్సులు 2700లున్నాయన్నారు. ప్రభుత్వం సరికొత్త బస్సులను కొనుగోలు చేయకుండా, కొత్త సిబ్బందిని రిక్రూట్‌మెంట్ చేసుకోకుండా సంస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రతినెలా సుమారు 200 హైయర్ బస్సులను సంస్థలోకి తీసుకుంటుందన్నారు. ఇదే విధంగా జరిగితే రాబోవు నాలుగు సంవత్సరాల్లో ఆర్‌టిసి పూర్తిగా మూతపడిపోతుందన్నారు. విద్యుత్ బస్సులు సైతం హైయర్ బస్సులు తీసుకోవడం అన్యాయమన్నారు. ప్రతేడాది 1000 బస్సులు సంస్థలోకి తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలకు విద్యుత్ బస్సులు తీసుకునేందుకు రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తుందని, అదే ప్రభుత్వం తీసుకుంటే ఆ రాయితీ సంస్థకు ఎంతో లాభం కాదా అని తెలిపారు. నగరంలో గతంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రెండవ, 9వ మహాసభలు నిర్వహించున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని డిపోల నుంచి ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొంటారన్నారు. ఈ మహాసభల్లో ఎదురవుతున్న ప్రమాదాలను, సమస్యలను అధిగమించేందుకు ఒక సెమినార్, ఉద్యోగుల హక్కులకు సంబంధించిన ఒక సెమినార్ ఉంటుందన్నారు. ఆర్‌టిసి ఉద్యోగుల వైద్య సౌకర్యం, వేతనాలకు, అలవెన్సులకు సంబంధించిన సమస్యలపై చర్చలు నిర్వహిస్తామన్నారు. దాదాపుగా 20 తీర్మానాలపై చర్చలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ 12వ మహాసభలో రానున్న రెండు సంత్సరాలకు సంబంధించిన కర్తవ్యలను నిర్దేశించుకొని కార్మిక, ఉద్యోగ హక్కుల రక్షణకు పునరంకితం కానున్నామన్నారు. ఈ మహాసభలకు సిఐటియు రాష్ట్ర నాయకత్వం సైతం హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు కట్టా సుబ్రహ్మణ్యం, నంద్యాల రాజశేఖర్, ఎ.కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉదయగిరి

మతత్వాన్ని పెంచి పోషిస్తున్న తరుణంలో నో అవర్ హిస్టరీ ఆర్గనైజర్ గుంటూరు వారు రూపొందించిన 'మన చరిత్రను తెలుసుకో' క్యాలెండర్‌ను బుధవారం మేకపాటి రాజమోహన్ రెడ్డి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆకుల నరసింహులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం కులాలకు, మతాలకు, భాషలకు, ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసి పోరాడారని ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అమరవీరుల త్యాగ ఫలితమని తెలియజేశారు. వారి ప్రాణాలను దేశం కోసం ప్రణంగా పెట్టి నా వారి బలిదానాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎంతో కష్టపడి అధ్యయనం చేసి అందించిన రాజ్యాంగంలో దేశ ప్రజలు ప్రజలందరూ గౌరవించాలన్న, విద్యార్థులు కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి అభ్యసించాలని కోరారు. జెవివి నాయకులు గాజులపల్లి రామిరెడ్డి, ప్రభుత్వ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ గౌస్ బాషా, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యార్థులున్నారు.

పింఛన్ దరఖాస్తులు పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని సింగపేట సచివాలయంలో బుధవారం ఎంపిడిఒ శ్రీదేవి నూతన పింఛన్ల దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 6 నెలల వ్యవధిలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సంబంధించి 231 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. వీటిని తగు పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామన్నారు. పంచాయతీ కార్యదర్శి రామారావు, తదితరులున్నారు.

జనం మెచ్చిన పాలన జగనన్నకే సాధ్యం

- నేతాజీ నగర్‌లో 'గడప గడపకు మనప్రభుత్వం'లో ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రంలోని ప్రజలందరూ మెచ్చుకునేలా పాలన అందించడం ఒక్క మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమైందని ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పడుగుపాడు పంచాయతీ నేతాజీ నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు హారతులతో ఘన స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరీ అర్హతను పరిశీలించి పథకాలను అందించాలన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చరిత్రలో ఒక్కరేనని తెలిపారు. వచ్చే నెల నుంచి పెన్షన్ 2,750 అందిస్తున్నారని సంక్షేమ పథకాలు అభివద్ధి దాత ప్రజలకు వాలంటరీలచే అందించేలా చర్యలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకష్ణారెడ్డి, జెడ్‌పిటిసి సభ్యురాలు కవరగిరి శ్రీలత, ఎంపిపి తుమ్మలపెంట పార్వతి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, డిఎల్‌డిం డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్ రెడ్డి, ఉప సర్పంచ్ అహ్మద్ బాషా, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, తహశీల్దార్ పద్మజ, ఎస్‌ఐ వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఎంఆర్ ఎన్నికపై హర్షం

ప్రజాశక్తి-అల్లూరు

రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు లాభదాయక కార్యాలయ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం వైసిపి నాయకులు దళవాయి మునిరాజా పేర్కొన్నారు. ఆయన మాట్లా డుతూ పార్లమెంటు బులిటెన్ 62609 ద్వారా ఏకగ్రీవంగా 15 మంది కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకోబడ్డారని హర్షం వ్యక్తం చేశారు.

స్వామి చెరువు పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని స్వామి చెరువు తూము నుంచి నీరు లీకు అవుతుందని కథనాలు రావడంతో బుధవారం ఇరిగేషన్ డిఇ శంకర్ నారాయణ, ఎఇ విక్రమ్ స్వామి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇ మాట్లాడుతూ తూము మరమ్మతులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. తూముకు సంబంధించిన లీకేజి ఫొటోలను, తూము పరిస్థితులను ఉన్నత అధికారులకు వివరించారు. శాశ్వత మరమ్మతులు చేయడానికి కలెక్టర్‌కు నివేదిక పంపుతామన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-అల్లూరు : పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ప్రతిఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం నగర పంచాయతీ పరిధిలోని బోడి సత్రం, ఆర్‌డిఆర్ కాలనీలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అనేక సలహాలు సూచనలు అందజేశారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉమా, తదితరులున్నారు.

కార్మికులపై వేధింపులను ఆపాలి : సిఐటియు

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని నాలుగవ డివిజన్ శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ కార్మికులను పనులలో రకరకాల ఇబ్బందులకు గురి చేస్తున్నందున, అందుకు నిరసనగా బుధవారం మస్టర్ పాయింట్ వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి యర్రంశెట్టి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు కొన్ని నెలల నుండి కార్మికులను రకరకాలుగా పనులలో వేధింపులకు గురి చేస్తున్నారని, ఆయన వేధింపులను కార్మికులు ప్రశ్నిస్తే, ఇంకా మరిన్ని వేధింపులకు, భయాందోళనలకు గురి చేస్తున్నాడన్నారు. ఆయన గత నెలలో కూడా కార్మికులపై దురుసుగా ప్రవర్తించి కార్మికులకు మస్టర్ వేయకుండా ఇళ్లకు పంపిన సందర్భం కూడా ఉందని తెలియజేశారు. ఆ విషయాన్ని పైఅధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని, అయినా మార్పు కనపడలేదని విమర్శించారు. ఇంకా దురుసుగా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. ఆయన వైఖరి మార్చుకొని కార్మికులను ఇబ్బందులకు గురి చేయకుండా మానుకోవాలని, లేనిపక్షంలో దశల వారీగా పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.పెంచలనరసింహం, కార్మికులు పాల్గొన్నారు.

సచివాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

గ్రామాల్లో ఎక్కడ ఏ సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో పెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలని అధికారులకు సచివాలయం ఉద్యోగులకు వాలంటీర్లకు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని మురుగళ్ల సజవాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకు ఒకసారి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారన్నారు. అందులో భాగంగా రెండవసారి ఈ సచివాలయం పరిధిలో రివ్యూ మీటింగ్ పెట్టడం జరిగిందన్నారు. 104 సమస్యలు ఉంటే దాదాపుగా సమస్యలను పూర్తి చేసాం పోతే 10 మిగిలి ఉన్నాయని, అవి కూడా తర్వాత రివ్యూ మీటింగ్‌కి సమస్యలన్నీ పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. రివ్యూ మీటింగ్ జరగకముందు విఆర్‌ఒ, కార్యదర్శి అన్ని శాఖలు అధికారులు ఏయే సమస్యలు ఉన్నాయో వారి ఇంటికి వెళ్లి ఎందువల్ల పెండింగ్ ఉన్నాయో, అవి అవుతుందా, లేదా వాళ్లకు తేల్చి చెప్పేలా పరిస్థితి ఉండాలన్నారు. అనంతరం ఎంపిడిఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ వాలంటీర్లకు ఇచ్చిన 50 ఇళ్ల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. రివ్యూ సమావేశానికి హాజరుకాని వాలంటీర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిటి రాజేష్, విద్యుత్ ఎఇ వెంకటేశ్వర్లు, సర్పంచ్ పువ్వాడి హరిత, నాయకులు శంకరయ్య, ఎపిఒ శిరీష తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఆటలపోటీలు

ప్రజాశక్తి-కావలి : 17వ తేదీన జరుగనున్న "ఆలిండియా పున్షనర్స్ డే" ను పురస్కరించుకుని, బుధవారం పెన్షనర్లకు ఆహ్లాదకర వాతావరణంలో స్థానిక మినీస్టేడియంలో ఆటలపోటీలు నిర్వహించారు. ఈ పోటీలను విశ్రాంత ఫిజికల్ డైరక్టర్ వై.కోటేశ్వరమ్మ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పెన్షనర్లు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండడానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండడానికి శారీరక వ్యాయామం అవసరమన్నారు. శరీరం ఆరోగ్యంగా ఉంటే మానసిక ఆరోగ్యం చేకూరు తుందన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో సహాధ్యక్షులు పూడితాకు రవికుమార్, కార్యదర్శి బి.కె.సాయిరాంసింగ్, కోశాధికారి యేపూరు వెంకయ్య సారథ్యంలో మొత్తం 50మంది పెన్షనర్లు పాల్గొన్నారు. షాట్‌పుట్, బాల్‌త్రో, డిస్క్‌త్రో, తదితర ఆటలు నిర్వహించారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

నారుమళ్లును పరిశీలిస్తున్న వ్యకాసం నాయకులు

నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - కావలి : ఇటీవల సంభవించిన మాండూస్ తుపాన్‌కు పంటలు నీట మునిగి ననష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కావలి సమీపాన బుడమగుంట గ్రామంలో నీటమునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడడుతూ కావలి మండలంలోని బుడమగుంట, రుద్రకోట, గౌరవరం గ్రామాల్లో వరినార్లు, వరినాట్లు నీటమునిగి ఒక్కో ఎకరానికి కనీసం రూ.15వేలు నష్టపోయి అల్లాడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులపట్ల ఉదారంగా వ్యవహరించి, నష్టపరిహారాన్ని అందజేయాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రకటించిన సహాయం ఆచరణలో ఇంతవరకు రైతులకు చేరలేదన్నారు. ఇప్పటికి కూడా వ్యవసాయ అధికారులు సర్వేచేసి, సమాచారాన్ని సేకరించడం, నష్టాలను అంచనా వేయడం, నష్టపరిహారాన్ని అంచనా వేయడం, బాధితులను గుర్తించడం, రైతులకు భరోసా కల్పించడం లాంటి ప్రాథమిక పనులను సైతం చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తమ గాఢనిద్రను వదిలి, బాధిత రైతాంగానికి సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు గుంజి వెంకటేశ్వర్లు, తన్నీరు మాల్యాద్రి, గుమ్మడి మధు, ఎస్.కె.ఖాదర్, శెట్టిపల్లి మల్లిఖార్జున, రైతులు పాల్గొన్నారు.

ఎపి కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-కొడవలూరు : జిల్లాలో నాలుగు రోజుల పాటు మాండూస్ తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు 30 వేల రూపాయలు చెల్లించాలని ఎపిరైతు సంఘం, ఏపీ కౌలు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పుత్తేటి మల్లికార్జున, గండవరపు ప్రవీణ్, పెంచలయ్య, కోసూరు లక్ష్మయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం ఈ సంఘాల ఆధ్వర్యంలో బుచ్చి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మినగల్లు, జొన్నవాడ, పెనుబల్లి, కాగులపాడు, దామరమడుగు గ్రామాల్లో సుమారు 2000 ఎకరాల్లో వరి పంట నీట మునిగి తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. రైతులు ఇప్పటికే తమ పొలాలపై15 వేల నుంచి 25 వేల ఖర్చు పెట్టారన్నారు. కౌలు రైతులు కౌలుతో కలిపి సుమారు 35 వేల రూపాయలు ఖర్చు చేశారన్నారు.ప్రభుత్వం వీరిని వెంటనే ఆదుకోవాలని కోరారు. గతేడాది పెన్నానదికి వచ్చిన వరదలు కారణంగా పొర్లు కట్టలు తెగి ఆ గ్రామాలను ముంచెత్తాయన్నారు. ఆ సందర్భంలో పంట కాలువలు పూడిపోవడం వల్ల మాండూస్ తుపాను కారణంగా వచ్చిన వర్షాలతో వర్షపు నీరు పొలాలను ముంచెత్తాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పంటకాలువలను తవ్వించాలని కోరారు. కార్యక్రమంలో విస్సా మునస్వామి, బిల్లా రఘురామయ్య, ఏడుకొండలు, పోతంశెట్టి శ్రీనివాసులు, చల్లకొలుసు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : పరిధిలో మాండూస్ తుపానుకు దెబ్బతిన్న పొగాకు పంటను వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ సందర్శించి రైతులకు సూచనలు ఇచ్చారు. తుపాన్ ప్రభావంతో నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు సుమారు 800 హెక్టార్లు పంట పాక్షికగా లేక పూర్తిగా దెబ్బతినిందని తెలియజేశారు. రైతులు పొలంలో ఉన్న నీరు వీలైనంత త్వరగా బయటకు తీసివేయాలని, నీరు ఉంటే మొక్క వేరుకు నేలలో శ్వాస అందక మొక్క త్వరగా చనిపోతుందన్నారు. అనుకూలమైన తేమ ఉన్నప్పుడు వీలైనంత త్వరగా అంతర సేద్యం చేయాలని, పంటలో అదనంగా పొలంకు సరిపోయే అమ్మో నియం సల్ఫేట్ వాడాలని, మొక్కలకు తెగుళ్ల సోకకుండా శిలీంద్ర నాసిని (కొస్పైడ్ లేదా కాబ్రియోటప్) పిచికారి చేయాలని తెలిపారు. మొక్కలు వేరు ద్వారా పోషకాలను తీసుకోలేదు కనుక నీటిలో కరిగే ఎరువులైన 19-19-19 లేదా 13-0-45 లనుపై పాటుగా పిచికారి చేయాలన్నారు. పొగాకు నారుమడులను కూడా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : తుపాన్ ప్రభావంతో మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం పంటల ఉత్పత్తి విభాగం సహాయకులు డాక్టర్ కిరంకుమార్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా పలు సూచనలను రైతులకు తెలియజేశారు. మినుము, పెసర పూత దశలో ఉన్నప్పుడు పొలంలో నిలువ ఉన్న నీటిని బయటకు తీసివేసి 2శాతం యూరియా ద్రావణాన్ని పంటలపై పిచికారి చేయాలన్నారు. లీటరు నీటికి శిలీంద్ర నాశని అయిన మాంకొజెబ్ 2.5గ్రాము కలిపి పిచికారి చేయాలని తెలిపారు. లద్దె పురుగు నివారణకు క్లోర్ పైరిపాస్ 2.5మిల్లీ లీటర్ల నీటిలోకలిపి పిచికారి చేయాలన్నారు. వరి నారుమడిలో జింక్ లోపం ఉన్న ఎడల లీటర్ నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్‌ను వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. నారు మడిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్బోఫ్యూరాన్3జి గుళికలు వెదజల్లాలని తెలిపారు. శాఖీయోత్పత్తి దశలో ఉన్న వరిలో నీరు నిలువ లేకుండా బయటకు తీయాలన్నారు. బ్రతికి ఉన్న దుబ్బలను పిలకలుగా విడదీసి ఖాళీ స్థలంలో నాటాలని తెలిపారు. ఎకరాకు 15 కిలోల ఫొటోస్ వేయడం వల్ల తెగుళ్ల నుండి తట్టుకుంటాయన్నారు. పిలక దశలో ఉన్న వరిలో కాండం తొలచే పురుగు మొవ్వు పిప్పి ఆశించే పురుగుల నివారణకు క్లోరిపైరిపాస్ హైడ్రోక్లోరైలీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.

పంట పొలాలను పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇందుపూరు, పురిణి గ్రామాలలో బుధవారం కావలి ఎడిఎ కన్నయ్య ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాండూస్ తుపాను ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విచారణ వ్యక్తం చేశారు. 40 రోజులకు పంట అలాగే దెబ్బతిన్న నారుమళ్లకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. నష్టపోయిన రైతులందరూ రైతు భరోసా కేంద్రాలలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే వీలైనంతవరకు పంట పొలాల్లో నీటిని ఉంచవద్దని రైతులకు సూచించారు. అధిక మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడరాదని రైతులకు వివరించారు. ఆయనతోపాటు వ్యవసాయ శాస్త్రవేత్త ఓబయ్య, మండల వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు, తదితరులున్నారు.

భారీ వర్షాలకు దెబ్బతిన్న పొగాకు - ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మాండూస్ తుపాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు దెబ్బతిన్నాయి. కురిసిన వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు వీలు లేకుండా పోవడంతో పొగాకు మిర్చి పంటలు నీట మునిగాయి. నాలుగు రోజులు నుండి వర్షపు నీళ్లలో నానటంవల్ల పొగాకు మొక్కలు ఉరకెత్తడంతో బతుకుతాయో లేదో నని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని నెర్దనంపాడులో ఈశ్వరరెడ్డి, గురుస్వామిరెడ్డి మరో ముగ్గురు రైతులకు చెందిన 25ఎకరాలలో రాజుల పాడుకు చెందిన మరో రైతు కొండయ్య 10ఎకరాలు పొగాకు రెలుపు సమయంలో తుపాన్ ప్రభావంతో అధిక వర్షాలతో నీట మునిగి ఉరకెత్తడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే లక్షల్లో ఖర్చు పెట్టి పొగాకు సాగు చేశామన్నారు. పంట దెబ్బతింటే మళ్లీ నాట్లు వేయాలంటే కష్టతరంగా ఉంటుందన్నారు. భారీ వర్షాలు అధికంగా పడ్డా పొగాకు మొక్కలు ఉరకెత్తిన, పురుగుల నివారణకు పలాన మందులు పిచికారి చేయాలని చెప్పే అధికారి కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బోర్డు అధికారుల పర్యవేక్షణ లోపించిందని, వెంటనే స్పందించి ఉరకెత్తిన పొగాకు తోటలను పరిశీలించి సలహాలివ్వాలని రైతులు కోరారు.

నీటిలో మునిగిన నారుమళ్లు

కోతకు గురైన కందమూరు ఉప్పువాగు

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు రూరల్ మండలంలోని కందమూర గ్రామం వద్ద ఉన్న ఉప్పు వాగు కోతకు గురై పొలాలు మునిగాయి. ఈ వాగు తోడేరు, శాంతినగర్, కందమూరు మీదుగా సౌత్‌మోపూరు చెరువుకు కలుస్తుంది. ఒక్కసారిగా వాగు కోతకు గురికావడంతో సుమారు 100 ఎకరాల పంటపొలాలు మునిగాయి. వాగు దగ్గర తగిన సహాయక చర్యలు తీసుకోవాలని బాధితులైన కందమూరు గ్రామరైతులు కోరుతున్నారు.

రైతులకు తక్షణమే సాయం అందించాలి



ప్రజాశక్తి బిట్రగుంట : మాండూస్ తుపాను కారణంగా దెబ్బతిన్న రైతులకు తక్షణమే సాయం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. బుధవారం బోగోలు మండల సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తుపాను వర్షాలకు మండలంలోని 16 పంచాయతీల్లో రైతులు సాగు చేస్తున్న వరి పంట నారు ముళ్ళు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం తక్షణమే రైతులకు సహాయం అందించి వారిని ఆదుకోవాలన్నారు. తుపాన్ కారణంగా పాడి పశువులు, మూగజీవాలు చనిపోయాయని బాధితులకు వెంటనే ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందించాలని తెలిపారు.